

తోడేళ్లగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

డోర్నకల్, నవంబర్ 18: సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి జరిగిందని తోడేళ్లగూడెం సర్పంచ్ పగడాల అంజయ్య అన్నారు. శనివారం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని, అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఉప సర్పంచ్ యలమద్ది పవన్, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ లాలూ మియా, పార్టీ గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీను, పీఏసీఎస్ డైరెక్టర్ బిల్లకంటి రామ్మూర్తి, నాయకులు టీ సతీశ్, టీ మాధవ రావు, చెక్కల రవికుమార్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

***కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి : జడ్పీటీసీ***

సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని జడ్పీటీసీ పొడిశెట్టి కమల అన్నారు. శనివారం మన్నెగూడెంలో మ్యానిఫెస్టోను వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పదేళ్లలో అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ కొండపల్లి రాధిక, ఎంపీటీసీ విజయ్‌పాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ వీరబాబు, జీ హైమావతి, నాయకులు పీ రామనాథం, రామ్మూర్తి, నెహ్రూ పాల్గొన్నారు.



మన్నెగూడెంలో మ్యానిఫెస్టో కరపత్రం అందజేస్తున్న జడ్పీటీసీ కమల

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

డోర్నకల్, నవంబర్ 18: ఓటు హక్కును ప్రతి ఓటరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ అన్నారు. శనివారం డోర్నకల్ రైల్వే స్టేషన్ ఆవరణలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమంలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని, వందశాతం ఓటుహక్కు నమోదు చేయాలన్నారు. నిజాయితీ, నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, ఏపీఎం శంకర్‌నాయక్, జూనియర్ అసిస్టెంట్లు శ్రీలక్ష్మి, సుజాత, సీసీ రాధ , మున్సిపల్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి
- తండాలు, గూడేలను పంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రిదే..
- రెడ్యానాయక్‌తో నియోజకవర్గ సమగ్రాభివృద్ధి
- కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎన్నికల ప్రచారంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు



చిన్నగూడూరు: పగిడిపల్లిలో మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సింహులపేట, నవంబర్ 18: ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని, డోర్నకల్ ఎమ్మెల్యేగా మరోసారి రెడ్యానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని వస్రంతండా, లోక్యతండా, గోల్‌బొడ్కతండా గ్రామ పంచాయతీ పరిధి తండాల్లో పార్టీ నాయకుడు టేకుల యాదగిరెడ్డి, మరిపెడ ఎంపీపీ అరుణ, జడ్పీటీసీ శారద, నిత్మమ్మ, సర్పంచులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలతో కలిసి నృత్యాలు చేశారు. కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల తీరును వివరించారు. మ్యానిఫెస్టోలో పొందుపర్చిన హామీలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అదేవిధంగా నర్సింహులపేటతో పాటు బొజ్జన్నపేట, కొమ్ముల వంచ, పడమటిగూడెం, నర్సింహాపురం, బంజర గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ మాట్లాడుతూ.. ఈనెల 30న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల మాటలకు మోసపోవద్దన్నారు. ప్రచారాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తాళ్లపల్లి రాణి, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, సంజీవరెడ్డి, మధు



నర్సింహులపేట: లోక్యతండాలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

రెడ్డి, రజితారెడ్డి, వెంకన్న, రమేశ్‌రెడ్డి, సరోజ, కిషన్ నాయక్, వెంకటేశ్వర్లు, నాయకీ, రామన్న, అనిల్, రవి, హోలి, సీతారాములు, జంపన్న, శ్రీను, వంశీ, లింగ్యా, మల్లయ్య, శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వీరన్న, రవీందర్‌రెడ్డి, వీరస్వామి పాల్గొన్నారు.

***బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం***

చిన్నగూడూరు: మండల కేంద్రంతో పాటు ఉగ్గంపల్లి, పగిడిపల్లి గుండంరాజుపల్లి గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించాయి. బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు కోరుతూ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకుడు మూల మురళీధర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు దుండి మురళి, సర్పంచ్ శిరీషా మంగీలాల్‌తో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచారు. ఎమ్మెల్యే రెడ్యాతోనే నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు సాగుతున్నదని తెలిపారు. రెడ్యాకు భారీ మెజార్టీ అందించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. మంగ్యానాయక్, చెక్కల శ్రీను, ఐలయ్య, వెంకన్న, గంగన్న పాల్గొన్నారు.

***ఊరూరా ప్రచార జోరు..***

దంతాలపల్లి: బీఆర్ఎస్ శ్రేణుల ఎన్నికల ప్రచారం ఊరూరా జోరుగా సాగుతున్నది. డీఎస్ రెడ్యానాయక్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని పెద్దముప్పారం, దాట్ల, దంతాలపల్లి, గున్నెపల్లి, తూర్పుతండా, ఆగపేట, కుమ్మరికుంట్ల, రేపోణి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోలో పొందుపర్చిన హామీలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ వొలాద్రి ఉమ, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి నాయిని శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ధర్మరాపు వేణు, యూత్ అధ్యక్షుడు కిశోర్‌కుమార్, నాయకులు వెంకట్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, రామకృష్ణ, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



దంతాలపల్లి: సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేస్తున్న నాయకులు



నర్సింహులపేట: కొమ్ములవంచలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ‘రెడ్యా’ తోడ్పాటుతో ప్రగతిపథంలో మరిపెడ

### మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరాకుమారి




మరిపెడలో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరాకుమారి

మరిపెడ, నవంబర్ 18: డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తోడ్పాటుతో మరిపెడ మున్సిపల్ కేంద్రం శరవేగంగా ప్రగతి సాధిస్తున్నదని మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సింధూరాకుమారి అన్నారు. శనివారం రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలో రూ.3కోట్లతో నిర్మించిన షటిల్, బ్యాడ్మింటన్ అండ్ ఆడిటోరియం జాతీయ స్థాయి క్రీడాలకు వేదికగా నిలిచిందన్నారు. రూ.3కోట్లతో సమీకృత మార్కెట్ నిర్మాణంతో చిరువ్యాపారుల కష్టాలు తీరాయన్నారు. రూ.75లక్షలతో మున్సిపల్ కేంద్రంలో అంతర్గత రోడ్లు నిర్మించారని, రూ.45కోట్లతో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు తోడ్పాటుతో ఆదర్శ మున్సిపాలిటీగా మరిపెడను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ప్రజలు అభివృద్ధికి అండగా నిలబడి, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు పానుగోత్ సుజాతా వెంకన్న, మాచర్ల స్రవంతి, రేఖ లలితా వెంకటేశ్వర్లు, ప్రగతి శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

***సన్నబియ్యం, రూ.400కే గ్యాస్..***

మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రేషన్‌కార్డు ఉన్న కుటుంబాలకు సన్నబియ్యం, రూ.400కే వంట గ్యాస్, సౌభాగ్యలక్ష్మి ద్వారా మహిళలకు రూ.3వేల జీవన భృతి అందిస్తుందని, కారు గుర్తుకు ఓటు వేయాలని పార్టీ రాష్ట్ర నాయకుడు కొంపెల్లి శ్రీనివాస రెడ్డి కోరారు. బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు కోరుతూ శనివారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు నిండైన దీవెనలు అందజేయాలని కోరారు. రైతుబంధు రూ.16వేలు, 24గంటల ఉచిత విద్యుత్, రూ. 5016 ఆసరా, దివ్యాంగులకు రూ.6,016 అందించనున్నట్లు కేసీఆర్ మ్యానిఫెస్టో రూపొందించినట్లు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే రెడ్యానాయక్‌కు గెలిపించి, అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు.



తాళ్లఊకల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

చిన్నగూడూరు, నవంబర్ 18: మండలంలోని ఆయా గ్రామాల్లో నేడు డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటించనున్నట్లు ఎంపీపీ వల్లూరి పద్మావెంకటరెడ్డి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే ఊరూరా ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 9గంటలకు విసంపల్లిలో ప్రారంభమై రాత్రి వరకు పది జీపీల్లో పర్యటన కొనసాగుతుందని, సమావేశాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎంపీపీ పద్మ కోరారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

డోర్నకల్, నవంబర్ 18: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం జోగ్య తండాలో జరిగిది. ఎస్సై ఝాన్సీ తెలిపిన వివరాల ప్రకారం.. జోగ్య తండాకు చెందిన చందావత్ పత్యా(35) అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపానికి గురై ఈనెల 16న పురుగుల తాగాడు. కుటుంబ సభ్యులు ఖమ్మం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.